1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 45 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 15 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 45 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Sunday 15 February 2026 PAGES : 8 PRICE : 3/-



## ఆర్థిక ఒత్తిళ్లున్నా బాధ్యతాయుత నిర్వహణతో ముందుకెళ్తున్నాం: లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 14)

ఆర్థిక ఒత్తిళ్లు ఉన్నా బాధ్యతాయుత నిర్వహణతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలకు కట్టుబడి ఉన్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని అభివృద్ధి నుంచి రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ ప్రాజెక్టు వరకు మార్పును తీసుకువచ్చే మహత్తర కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని వివరించారు. ఇవి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు బలమైన పునాదులను నిర్మిస్తున్నాయని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌పై చూపుతున్న అచంచల మద్దతుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మార్గదర్శకత్వం, ప్రోత్సాహం రాష్ట్రానికి శక్తినిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

## దేశ వ్యవసాయ రంగం ఉత్పత్తిలో ఏపీ వాటా 10 శాతం: మంత్రి అచ్చెన్నాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 14)

వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. శాసనసభలో ఆయన వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు."వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతును రాజుగా నిలబెట్టాలనే సంకల్పం మాది. దీని కోసం 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రారంభించాం. యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే.. వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారాలి. ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.

# ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ఇది



### ఏపీ సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 14)

ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు.

రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు."ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది.

#### రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే

హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. -మిగతా 2లో

## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు... అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?: బొత్స

- కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప కేటాయింపులు లేవన్న బొత్స
- మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మోసం చేశారని విమర్శ
- ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్ర అప్పుల లెక్కలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని వ్యాఖ్య
- ఈ బడ్జెట్ ప్రజల ధైర్యాన్ని, స్థైర్యాన్ని దెబ్బతీసిందని తీవ్ర విమర్శ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 14)



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శాసన మండలి మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేత, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన పసలేని బడ్జెట్ అని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ పేర్లను పదిసార్లు ప్రస్తావించడం తప్ప ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని ఆయన దుయ్యబట్టారు. ఈ బడ్జెట్ ప్రజల్లో ఉన్న కొద్దిపాటి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా దెబ్బతీసిందని, ఇది మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో బొత్స మాట్లాడుతూ, ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు.మహిళా సాధికారతపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "గతంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, వారిలో పారిశ్రామిక స్ఫూర్తిని నింపడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సున్నా వడ్డీని అమలు చేశాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా -మిగతా 2లో

## బంగ్లాదేశ్ ప్రధానిగా తారిఖ్ రెహమాన్ ప్రమాణస్వీకారం.. మోదీకి ఆహ్వానం..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 14)

బంగ్లాదేశ్‌లో విజయం సాధించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ .. ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బీఎన్‌పీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ దేశ నూతన ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా పలు దేశాల నేతలను ఆహ్వానించాలని ఆ పార్టీ యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాసియా దేశాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఒకవేళ మోదీ హాజరైతే.. భారత్-బంగ్లా సంబంధాల్లో ఇదొక కీలకమైన పరిణామంగా మారనుంది. 2024 ఆగస్టులో జరిగిన విద్యార్థుల ఉద్యమంలో హసీనా ప్రభుత్వం కుప్పకూలిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక సలహా మండలి బంగ్లా పాలనను పర్యవేక్షిస్తూ వచ్చింది. ఆ సమయంలో రెండు దేశాలు దౌత్యపరమైన ఒడుదొడుకులను ఎదుర్కొన్నాయి. ఇదిలా ఉంటే.. బీఎన్‌పీ విజయంపై ఇప్పటికే భారత్ నుంచి సందేశం వెళ్లింది. రెహమాన్ కు మోదీ ఫోన్ చేసి అభినందించారు. ఆయన నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికలు నిదర్శనమని పేర్కొన్నారు. దీనిపై మోదీకి బీఎన్‌పీ ధన్యవాదాలు తెలిపింది.

## అవాస్తవాలను ప్రచారం చేయడమే రాహుల్ సిద్ధాంతం: అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 14)

అవాస్తవాలను ప్రచారం చేయడమే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సిద్ధాంతమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. అమెరికాతో కుదుర్చుకున్న ట్రేడ్ డీల్‌పై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. ఈ డీల్‌తో భారత మత్స్య కారులకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని షా స్పష్టం చేశారు. పుదుచ్చేరి పర్యటనలో భాగంగా ఆయన రాహుల్ తీరును తప్పుబట్టారు. "రోజువారీ అబద్ధాలతో రాహుల్ కొత్త సంప్రదాయాన్ని తీసుకొస్తున్నారు. అవాస్తవాలు ప్రచారం చేయడమే ఆయన సిద్ధాంతం. వాటినే పదే పదే చెబుతున్నారు. ఆయన అబద్ధాలను ప్రజలు పట్టించుకోరు. ట్రేడ్ డీల్‌పై ఆరోపణలు చేస్తూ మత్స్యకారులను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. రైతుల ప్రయోజనాల కోసమే ప్రధాని మోదీ అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. -మిగతా 2లో

## రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్లేలా బడ్జెట్: మంత్రి నాదెండ్ల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 14)



విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్లేలా బడ్జెట్ ఉందని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మీడియాపాయింట్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రెవెన్యూ లోటు పూడ్చేలా ఈ సారి బడ్జెట్ ప్రణాళికలు ఉన్నాయన్నారు. రెవెన్యూ పన్నులు రూ.1.25లక్షల కోట్లకు పెంచారని తెలిపారు. వైకాపా విధ్వంసంతో రాష్ట్రంలో సంక్షేమంపై అనుమానాలు ఉండేవన్నారు. వాటిని పటాపంచలు చేస్తూ సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేశామని వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలు ఎక్కువ, ఆర్థిక వనరులు తక్కువగా ఉన్నా ముందుకు వెళ్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. కేంద్ర సహకారంతో ఇబ్బందులు అధిగమించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వేగంగా సాగుతోందని వివరించారు. అమరావతి నిర్మాణంలో భాగంగా రూ.57 వేల కోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ద్వారా రాష్ట్రానికి ఆదాయం గణనీయంగా పెరగనుందని వెల్లడించారు. మూడు ఎకనమిక్ కారిడార్లు ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్నామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని మంత్రి వివరించారు.

## బంగ్లాదేశ్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం

**విజయం అనంతరం తొలి ప్రసంగం చేసిన తారిఖ్ రెహ్మాన్**
**బంగ్లాదేశ్ ప్రజలకే ఈ విజయం చెందుతుందన్న బీఎన్‌పీ అధినేత**
**హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకుందామన్న తారిఖ్ రెహ్మాన్**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 14)

బంగ్లాదేశ్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తామని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఛైర్మన్ తారిఖ్ రెహ్మాన్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఆయన తొలి ప్రసంగం చేశారు. తమ విజయం బంగ్లాదేశ్ ప్రజలకే చెందుతుందని అన్నారు. ఇప్పుడు మనమంతా స్వేచ్ఛను పొందామని, హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకున్నామని ఆయన పేర్కొన్నారు.బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారందరికీ ఈ విజయన్ని అంకితమిస్తున్నామని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలే దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయని అన్నారు.కాగా, భారత్, చైనా వంటి దేశాలతో సంబంధాలలో సమతుల్యత పాటిస్తామని తారిఖ్ రెహ్మాన్ గతంలో అన్నారు. రెండు దేశాల నిర్ణయాలు, ప్రయోజనాలపై ఆధారపడి భారత్‌తో తమ సంబంధాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

# మహనీయుడు దామోదరం సంజీవయ్య

## జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)
రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో కృషి చేసి ప్రత్యేక గుర్తింపు పొందిన మహనీయుడు దామోదరం సంజీవయ్య అని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలందించిన దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడులో జన్మించారని, చిన్ననాటి నుంచే ప్రతిభ కనబరిచిన ఆయన చదువులోనే కాకుండా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లోనూ విశేషంగా రాణించారన్నారు. రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని పొందిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడం, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ఏసీబీ వ్యవస్థను దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీ లో స్థాపించారన్నారు. వ్యవసాయాధారిత రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని గాజులదిన్నె, వరదరాజులు, పులిచింతల, వంశధార వంటి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆయన చూపిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని, ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

## లక్ష రూపాయల మేర నష్టం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 14)
పట్టణంలోని పిచ్చిరెడ్డితోట గురిజాల చెన్నయ్య, అంకమ్మలకు చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా శనివారం దగ్ధం అయింది. కూలీ పనుల నిమిత్తం భార్య, భర్తలు ఇద్దరు ఇంటికి తాళం వేసి పనులకు వెళ్ళారు. వారు ఇంటి నుంచి వెళ్ళిన అర్ధ





గంట తర్వాత పట్టణంలో విద్యుత్ సౌకర్యం అందించడంతో ఒక్క సారిగా షార్ట్ సర్క్యూట్ జరిగి పూరిల్లు దగ్ధమైంది. మంచి ఎండ కావడంతో క్షణాల్లో ఇళ్ళు పూర్తిగా కాలిపోయింది. ఇంటి పక్కన వారు స్పందించి నీళ్ళు చల్లి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఎండ వేడిమి దెబ్బకు ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటనలో ఇంట్లోని మంచాలు, సామాన్లతో పాటు రూ.30 వేలు విలువ చేసే మోటార్ సైకిల్, ఓ కలర్ టివి, పూరి గుడిసె తొలగించి రేకులు వేసుకునేందుకు తెచ్చుకున్న రూ.20 వేల నగదు, బట్టలు, ఇతర ముఖ్యమైన కార్డులు, కాగితాలు పూర్తిగా మంటల్లో దహనమయ్యాయి. దీంతో ఆ కుటుంబం భోరున విలపించింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని, తమకు ఇంటిని ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయ, సహకారాలు అందించాలని వేడుకున్నారు. విఆర్ఓ మోషే సంఘటనా స్థలానికి వచ్చి వారి వివరాలు సేకరించారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రస్తుత పరిస్థితుల్లో

# మెరుగైన బడ్జెట్ ఇది

గతంలో ఉన్నట్లే నిక్కచ్చిగానే ఉంటా
ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారు" అని చంద్రబాబు తెలిపారు.

# ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు... అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?: బొత్స

నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సున్నా వడ్డీ డబ్బులు జమ అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా ఆ సున్నా వడ్డీ పథకం ఏమైందో తెలియదు. బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. ఎలాంటి ఆర్థిక చేయూత లేకుండా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎలా మారుస్తారో చంద్రబాబు చెప్పాలి.

ఇది మహిళలను మోసం చేయడం కాదా?" అని బొత్స ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.
గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం కోత పెట్టిందని బొత్స ఆరోపించారు. "గతంలో ఉపాధి హామీ పథకం కింద 100 శాతం నిధులను కేంద్రమే భరించేది. ఇప్పుడు కేంద్రం నిబంధనలు మార్చి మెటీరియల్, లేబర్ కాంపోనెంట్లలో 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పింది. గత ప్రభుత్వాల హయాంలో ఏటా సగటున రూ. 5,000 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేసేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రం కనీసం రూ. 2,000 కోట్లు కేటాయించాలి. కానీ బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే చూపించారు. మిగిలిన బ్యాలెన్స్ సంగతేంటి? అంటే ఈ పథకాన్ని కూడా నీరుగార్చబోతున్నారా?" అని ఆయన నిలదీశారు. రాష్ట్ర అప్పుల విషయంలోనూ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోందని బొత్స ఆరోపించారు. రాష్ట్ర విభజన నుంచి వారసత్వంగా రూ. 9.46 లక్షల కోట్ల అప్పులు వచ్చాయని చెప్పడం సత్యదూరమని అన్నారు. "మా ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్లతో కలిపి మేం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే. అంతకుముందున్న టీడీపీ ప్రభుత్వం రూ. 2.30 లక్షల కోట్ల అప్పు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే, అప్పుల భారాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని బొత్స వివరించారు. ఈ బడ్జెట్‌లో కేవలం ప్రగల్భాలు తప్ప, నిర్దిష్ట కేటాయింపులు, ప్రజలకు భరోసా ఇచ్చే అంశాలు ఏవీ లేవని విమర్శించారు.

# అవాస్తవాలను ప్రచారం చేయడమే రాహుల్ సిద్ధాంతం: అమిత్ షా

ఐరోపా, కెనడాలతోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. ఈ ఒప్పందాలతో దేశంలోనిమత్స్యకారులకు, రైతులకు, పశుపోషకులకు అపారమైన అవకాశాలు లభిస్తాయి. గత యూపీఏ హయాంలో రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టేశారు." అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

# సామాజిక న్యాయం, సమానత్వం, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు దామోదర సంజీవయ్య

# ఆడ, మగ అని తేడా లేకుండా పిల్లలందరూ చదువుకోవాలి

## జిల్లాలో ఉన్న యానాది కుటుంబాలను సర్వే చేయాలి


## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఫిబ్రవరి 14)
సామాజిక న్యాయం, సమానత్వం మరియు పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు దామోదర సంజీవయ్య గారని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు దామోదర సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు దామోదర సంజీవయ్య గారి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు దామోదర సంజీవయ్య గారని ఆదర్శంగా తీసుకోవాలని మనందరం పని చేయాలన్నారు. 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లాలో జన్మించిన సంజీవయ్య గారు సాధారణ కుటుంబంలో పుట్టి, స్వీయ ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగారు. కష్టపడి చదువుకొని న్యాయవాదిగా స్థిరపడి, అనంతరం ప్రజాసేవలో ప్రవేశించారు. ఆయన 1960 నుండి 1962 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సమానత్వం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దామోదర సంజీవయ్య గారు భారతదేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. ఆయన పదవీకాలంలో విద్య, వ్యవసాయం, ఉద్యోగ అవకాశాల విస్తరణకు ప్రాధాన్యత ఇచ్చారు. పేదల సంక్షేమం, సామాజిక సమగ్రత కోసం ఆయన తీసుకున్న చర్యలు ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.
ఆడ,మగని తేడాలేకుండా ఓపికతో తల్లిదండ్రులు పిల్లలను చదివించాలన్నారు. చదువుతూనే వారి జీవన ప్రమాణాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. జిల్లా లోని 20 మండలాలలో ఉన్న యానాది కుటుంబాలను పూర్తి గా సర్వే చేయాలన్నారు. యానాది కుటుంబాలు ఎన్ని ఉన్నాయని, అందులో ఎంత మందికి ఆధార్,రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు ఉన్నాయా లేవాని పూర్తి సర్వే చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారిని ఆదేశించారు. ముఖ్యంగా ఆధార్ కార్డు ఉంటేనే ప్రభుత్వ పేదలకు అందజేసే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ, ఉప కలెక్టర్ లవన్న, సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి డ్వామా పిడి విజయలక్ష్మి, విద్యుత్‌శాఖ ఎస్ఈ ఆంజనేయులు, డిఎస్‌డిఓ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సి, ఎస్టీ సంఘాల నాయకులు దేవర కొండ రాము, డాక్టర్ చారువా, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 14)
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి కార్యక్రమాన్ని శనివారం మాచర్ల పట్టణంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బీసీ నవ చైతన్య వేదిక సంఘ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. మొదటిగా దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ఈ దేశంలో తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య చిరస్మరణీయుడని ఆయన అందించిన సేవలు మరువలేనివని, రాష్ట్రంలో కేంద్రంలో అనేకమైన మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకు వన్నెతెచ్చిన మహానుభావుడు దామోదర సంజీవయ్య అని ఆయన అన్నారు. దళిత బహుజన బీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగు జార్జి మాట్లాడుతూ కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో 14 ఫిబ్రవరి1921న ఒక దళిత కుటుంబంలో జన్మించి ఉన్నత స్థాయికి ఎదిగి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించినటువంటి మహోన్నత వ్యక్తి దామోదర సంజీవయ్య అని అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ దామోదర సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన అందించిన సేవలను కొనియాడారు. న్యాయవాది జీజేరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య కష్టపడి చదువుకొని రాజకీయంగా అనేకమైన పదవులు పట్టడం జరిగిందని యువత సంజీవయ్యను స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. బిసి నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ పేదవాడు ముఖ్యమంత్రి పదవి చేపట్టడం దామోదర సంజీవయ్య ఒక నిదర్శనమని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద కులాలంతా కలిసి ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గంలో బీసీ అభ్యర్థిని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకుడు పరిమళ్ళ రాజారావు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

## ఆర్డీవో చంద్ర మోహన్



(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఫిబ్రవరి 14)
మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్లెం కొండేశ్వర స్వామి ఆలయం వద్ద చేపట్టిన ఏర్పాట్లను బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ సీతారాం రెడ్డి, ఆర్టీసీ డీఎం నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, రవాణా, పారిశుద్ధ్యం, భద్రత వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. శివరాత్రి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు చర్యలు తీసుకున్నామని ఆర్డీవో చంద్ర మోహన్ వెల్లడించారు. భక్తులు సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.







ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

15.02.26 ఆదివారం


## పాకల బీచ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

మంత్రుల ప్రకటన





(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 14)

పాకల బీచ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రులు కందుల దుర్గేశ్, డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. శనివారం రాత్రి బీచ్ ఫెస్టివల్‌లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బి ఎన్ విజయ్ కుమార్, (తరువాయి 4లో...)

# విఐపి పాస్‌లు రద్దు

ఉచిత దర్శనాలకు లైన్ క్లియర్

సాధారణ భక్తులకే ప్రాధాన్యత

క్యూలైన్‌లో ఉండే వారికి నీరు, మజ్జిగ ఏర్పాట్లు

మీడియా సమావేశంలో ఆలయ ఈఓ నారాయణరెడ్డి

షణ్ముఖ వెలుగు కథనానికి స్పందన

షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్


షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

రాష్ట్రమంతా ఓ రూల్....!

పొదిలి శివాలయానికి మాత్రం మరో రూల్ కావాలంట...!!

సాధారణ భక్తులకు ప్రాధన్యమివ్వాలన్న ముఖ్యమంత్రి

పొదిలి శివాలయంలో మాత్రం ఉభయదాతలకు ప్రత్యేక పాస్‌లు కావాలన్న ఆలయ చైర్మన్

ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సిందేనన్న ఆలయ అధికారులు, పోలీసులు

ఉచిత దర్శన బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేసిన డిఎస్పీ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 13)

www.shanmukhavelugu.com
14 Feb 2026 - Page 3

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 14)

శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ఎటువంటి విఐపి పాస్‌లు లేవని, వాటిని పూర్తిగా రద్దు చేసినట్లు ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్యలు స్పష్టం చేశారు. షణ్ముఖ వెలుగు దినపత్రికలో శనివారం ప్రచురించిన "రాష్ట్రమంతా ఓ రూల్... పొదిలి శివాలయానికి మాత్రం మరో రూల్ కావాలంట" అనే శీర్షిక పేరుతో కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆలయ అధికారులను వివరణ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా ఏ ఆలయంలో కూడా విఐపి పాస్‌లు విడుదల చేయలేదని స్పష్టం చేయడంతో శనివారం పొదిలి శివాలయం ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, ఆలయ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్యలు మీడియాకు వివరాలను వెల్లడించారు.

శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎలాంటి విఐపి పాస్‌లు లేవని, వాటిని పూర్తిగా రద్దు చేసినట్లు తెలిపారు. దీంతో పాటు ప్రతి ఏడాది భక్తుల నుంచి సాధారణ దర్శనానికి వసూలు చేసే రూ.10 లను కూడా తొలగించి పూర్తి ఉచితంగా స్వామి వారి దర్శన భాగ్యం కల్పించామని తెలిపారు. సాధారణ భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ఉచిత దర్శనంతో పాటు శ్రీఘ్ర దర్శనం రూ.100, అభిషేకాలకు రూ.200 నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అభిషేకాలు కూడా ఉదయం 6 గంటల లోపు మాత్రమే నిర్వహిస్తారని వారు స్పష్టం చేశారు. ఉచిత దర్శనం, విఐపి పాస్‌లు రద్దు చేయడం వంటి ప్రకటనలు చేయడంతో సామాన్య భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా క్యూలైన్‌లో నిలబడే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ తాగునీరు, మజ్జిగ వంటి వాటిని ఏర్పాటు చేస్తారని తెలియజేశారు. అనంతరం ఆలయ పరిసరాలను, రథాన్ని తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్‌కుమార్, ఎస్ఐ ఎస్ రాజేష్‌లు ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, ఆలయ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ఆలయ సిబ్బంది కాటూరి ప్రసాద్, మాజీ వార్డు మెంబర్ మీగడ ఈశ్వర్‌రెడ్డి తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు.



## సంగమేశ్వర ప్రాజెక్టుకు రూ.25 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 14)

మండలంలోని చెన్నుపాడు సమీపంలో ఉన్న శ్రీ పోతుల చెంచయ్య ప్రాజెక్టుకు శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో రూ 25 కోట్లు నిధులు కేటాయించారు. సంగమేశ్వరం ప్రాజెక్టు పూర్తికి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య చొరవతో నిధులు కేటాయించడం ఎంతో సంతోషమని మండలంలోని ప్రజలు హర్షవ వ్యక్తం చేశారు. నిధులు కేటాయించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సాగర తీరంలో సందడి..!

బీచ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన ప్రముఖులు

ప్రత్యేక ఆకర్షణగా హెలీ టూరిజం, బోట్ రైడింగ్





(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 14)

కొండపి నియోజకవర్గం సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరం ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఈనెల 14, 15 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో సముద్ర తీరంలో శనివారం సందడి నెలకొంది. హెలీ టూరిజం, స్పీడ్ బోట్ రైడింగ్, ఫుడ్ స్టాల్స్, వివిధ రకాల ఉత్పత్తుల ఎగ్జిబిషన్ స్టాల్స్, శివరాత్రి కళ ఉట్టిపడేలా భారీ సైకత శిల్పాలు రూపొందించి సర్వహంగులతో, సర్వాంగ సుందరంగా చేసిన ఏర్పాట్లను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర, తదితరులు పాల్గొని ప్రారంభించారు. ఎంపీ, రియాజ్, సత్య, సుచిత్ర, మేయర్ హెలికాప్టర్లో ప్రయాణించి సందర్శకులలో ఉత్సాహం నింపారు. (తరువాయి 4లో...)

## శ్రీశైలం మల్లన్నకు చీరాల చేనేత తలపాగా మహాశివరాత్రి రోజు అలంకరణ

నాలుగు తరాలుగా కొనసాగుతున్న ఆనవాయితీ



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 14)

మహాశివరాత్రి పర్వదినాన శ్రీశైలం మల్లన్నకు స్వయంగా వస్త్రాన్ని నేసి స్వహస్తాలతో శివయ్యకి (శ్రీశైలం దేవస్థానం శిఖరం) అలంకరించే దివ్యమైన అవకాశం చీరాల మండలం హస్తినాపురం గ్రామానికి చెందిన సామాన్య చేనేత కుటుంబీకులు పృథ్వి వంశస్థులకు దక్కింది. తలపాగా వస్త్రాన్ని మగ్గంపై తయారు చేసి మహాశివరాత్రి రోజున మల్లన్నకు అధికారికంగా సమర్పించడం పూర్వజన్మ సుకృతం అని తలపాగా వస్త్ర తయారీదారు, చేనేత కార్మికుడు పృథ్వి సుబ్బారావు మీడియాతో తెలిపారు. వారసత్వంగా లభించిన ఈ అవకాశాన్ని నాలుగు తరాలుగా ఆచరిస్తున్నట్లు సుబ్బారావు తెలిపారు. తన తండ్రితో పాటు సుబ్బారావు గత 30 సంవత్సరాలుగా తల పాగా అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. (తరువాయి 4లో...)

# పాప భంజనం..ముక్తి ప్రదాయకం మహాశివరాత్రి పర్వ దినం

మహాశివరాత్రి షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రత్యేక కథనం



పండుగలన్నింటిలో మహా శివ రాత్రి పర్వ దినానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. రాత్రి పూట జరుపుకునే పండుగ కావడంతో పాటు భక్తులు జాగరణ చేసే పండుగ కావడంతో మహా శివ రాత్రికి ఒక ప్రత్యేకత చేకూరింది. ప్రతి సంవత్సరం మాఘ మాస బహుళ చతుర్దశి నాడు మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు అత్యంత పవిత్రంగా భక్తి భావంతో జరుపుకుంటారు. ఓం నమః శివాయ అనే పంచాక్షరీ మంత్రం అత్యంత ప్రభావవంతమైనది. మన పాపాలను క్షాళనం చేసి పుణ్యాన్ని పరమేశ్వరుని సాన్నిధ్యాన్ని ప్రసాదించే శక్తి పంచాక్షరీ మంత్రానికి ఉంది. ఆలయాలలో పరమేశ్వరుడు లింగ రూపంలో పూజలందుకోవడం విశేషం, శివ లింగం విశ్వానికి విశ్వ సృష్టికి ప్రతీక. శుభంకరుడు, పరమేశ్వరుడు, పార్వతీ పరమేశ్వరులు ఆది దంపతులు, పార్వతీ పరమేశ్వరులను జగత్తుకు తల్లిదండ్రులుగా మహా కవి కాళిదాసు అభివర్ణించాడు. పరమేశ్వరుడు లింగాకృతి ధరించడం వెనుక ఒక పురాణ కథ ప్రచారంలో ఉంది. పూర్వకాలంలో శ్రీ మహావిష్ణువు, బ్రహ్మ ఇరువురి మధ్య తమలో ఎవరు అధికులు? అనే విషయమై వివాదం చెలరేగింది. ఆ సమయంలో పరమేశ్వరుడు వారికి ప్రత్యక్షమై మహా శివలింగాకృతి ధరించాడు, తన ఆద్యంతాలను ఎవరైతే తెలుసుకోగలుగుతారో వారే అధికులు అని చెప్పడంతో ఆ శివలింగం ఎత్తును తెలుసుకోవడం కోసం బ్రహ్మ హంస వాహనం పై ఆకాశంలోకి వెళ్ళాడు. శ్రీ మహావిష్ణువు వరాహ రూపం ధరించి ఆ శివలింగం యొక్క మొదలును తెలుసుకునేందుకు భూమిని తవ్వుకుంటూ వెళ్ళాడు. పరమేశ్వరుడు తన ఆద్యంతాలను మీలో ఎవరైనా తెలుసు కోగలిగారా? అని ప్రశ్నించగా బ్రహ్మ తాను శివలింగం యొక్క చివరి భాగాన్ని చూడగలిగానని అబద్ధం చెప్పాడు. శ్రీ మహావిష్ణువు మాత్రం ఆ శివలింగం యొక్క మొదలును తాను చూడలేకపోయానని చెప్పి పరమేశ్వరుని ఆధిక్యతను నిజాయితీగా అంగీకరిస్తాడు. అబద్ధ మాడిన బ్రహ్మదేవుని పరమేశ్వరుడు మందలిస్తాడు. పరమేశ్వరుడు అర్ధరాత్రి సమయంలో లింగాకృతి ధరించాడని భక్తులు విశ్వసిస్తారు. పరమేశ్వరుని అనుగ్రహం కోసం మహాశివరాత్రి రోజు భక్తులు ఉపవాస జాగరణ చేస్తారు. అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. ప్రతి నెలలో బహుళ చతుర్ధశిని మాస శివరాత్రిగా పరిగణిస్తారు. అయితే మాఘ మాసం కృష్ణపక్షంలో బహుళ చతుర్దశి నాడు వచ్చే శివరాత్రిని మాత్రమే మహాశివరాత్రిగా పెద్దలు నిర్ణయించారు. శివలింగం యొక్క తుది మొదలును తెలుసుకునేందుకు బ్రహ్మ బిశ్రీమహావిష్ణువు ప్రయత్నం చేసిన గాథను తెలియచెప్పే శివలింగం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలోని లింగోద్భవ స్వామి వారి ఆలయంలో ఉంది. ఇక్కడ శివలింగంపై పరమేశ్వరుని ముఖంతో పాటు హంస వరాహ చిహ్నాలను చెక్కి ఉండడాన్ని మనం గమనించవచ్చు, మహాశివరాత్రి పర్వదినాన్ని పలు ఆలయాలలో వైభవంగా నిర్వహిస్తారు. శివపార్వతుల కళ్యాణం కూడా నిర్వహిస్తారు. మార్కాపురం జిల్లాలోని త్రిపురాంతక మహా క్షేత్రం చాలా ప్రసిద్ధి చెందింది, శ్రీశైలానికి తూర్పు ద్వారంగా దీన్ని పరిగణిస్తారు. పూర్వకాలంలో పరమేశ్వరుడు త్రిపురాసురులను సంహరించిన ప్రదేశం కావడంతో ఈ ప్రాంతానికి త్రిపురాంతకం అనే పేరు వచ్చింది. మహాశివరాత్రి నాడు పెద్ద సంఖ్యలో భక్తులు త్రిపురాంతకం క్షేత్రంలో పూజలు నిర్వహిస్తారు. భైరవకోన, రామతీర్థం, మన్నూరు, జమ్ములపాలెంల లోని శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తారు. ప్రతి శివాలయం హరహర మహా దేవ శంభో శంకర అంటూ భక్తులు చేసే శివ నామ స్మరణతో మార్మోగుతుంటుంది. ఒంగోలులో క్రీస్తు శకం 16 వ శతాబ్దంలో ఒంగోలు రాజుల మంత్రి వంకాయలపాటి వీరన్న నిర్మించిన కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం బాగా ప్రసిద్ధి చెందింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం శ్రీకాళహస్తి మహానంది అరుణాచలం వంటి ఇతర ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు పంచారామ క్షేత్రాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి పూజలు నిర్వహిస్తారు. భక్తులు మహాశివరాత్రి పర్వదినాన్ని నియమనిష్ఠలతో పాటించి పరమేశ్వరుని ఆరాధించి ఆయన అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరుకుందాం. అజ్ఞాన జనితమైన అహంకారాన్ని తొలగ చేసుకుని ఆత్మ జ్ఞాన స్వరూపులై పరమేశ్వరుని ఆరాధనలో తరించి ముక్తిని పొందగలగడమే మహా శివ రాత్రి పర్వ దినం జరుపుకోవడంలోని ఆంతర్యం, ఈ సృష్టిలో ప్రతిదీ శివ మయం. ప్రతి ప్రాణి ఈశ్వరాంశ సంభూతం, ఏ ప్రాణికి అపకారం తలపెట్టకుండా ఉండడం సర్వ ప్రాణి హితాన్ని కోరుకోవడం పుణ్య కర్మలను ఆచరించడం ద్వారా పరమేశ్వరుని అనుగ్రహానికి తప్పక పాత్రులం కాగలుగుతాం.



(ఎంవిఎస్ శాస్త్రి, ఒంగోలు
సెల్ 99484 09528)

# టీజీటీ, పిఈటీ టీచర్లను సీఆర్డీలుగా మార్పు చేయండి

ప్రభుత్వ చీఫ్ విప్ జీవిని కలిసి విన్నవించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 14)

ఏపీ గిరిజన సంక్షేమ శాఖలో అవుట్సోర్సింగ్ విధానంలో 2016లో పరీక్ష, ఇంటర్వ్యూ విధానంలో ఎంపికైన తమను కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్స్(సీఆర్టీ)లుగా మార్పుచేసి మినిమమ్ టైమ్ స్కేలు పరిధిలోకి వచ్చేలా మార్పులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టీజీటీ, పీఈటీ టీచర్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. 2016 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా తాము అవుట్ సోర్సింగ్ ద్వారా ఎంపికయ్యామని, నాటి నుండి నిజాయితీ, నిబద్ధతతో టీజీటీ, పిఈటీలుగా పనిచేస్తున్నామని వివరించారు. 10 ఏళ్ళపాటు తాము అందించిన సేవలను గుర్తించి అర్హతలను ప్రామాణికంగా తీసుకొని సీఆర్టీలుగా మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వారికి భరోసానిచ్చారు. కార్యక్రమంలో టీజీటీ, పీఈటీ టీచర్లు పాల్గొన్నారు.

# దామోదర సంజీవయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవ య్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం దామోదర సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఎదురు ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి రాజబాబు, ఒంగోలుపార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దామోదర సంజీవ య్య ఆంధ్రప్రదే శ్ తొలి ముఖ్యమంత్రి గాపని చేశారని అన్నారు. దామోదర సంజీవయ్య బాల్యం నుండి అనేక కష్టాలు పడి ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. దామోదర సంజీవ య్య చదువు ద్వారానే ఏదైనా సాధించవచ్చునని గ్రహించి చిన్నతనం నుండి సామాన్య జీవితంగడిపి ఉన్నత స్థాయికి ఎదిగార న్నారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ కల్పనకుమారి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ సీతారామ య్య, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేషు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పు వరపు సుచిత్ర, జిల్లా సాంఘి కసంక్షేమశాఖ అధికారి లక్ష్మణ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, దళిత సంఘాల ప్రతినిధులు నీలం నాగేంద్ర, యాదాల అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వీఐపి పాస్‌లు రద్దు



# పాకల బీచ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం




ఎం ఎం కొండయ్య, కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ వి హర్ష వర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. సముద్ర హారతి కార్యక్రమంలో పాల్గొని, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.






# శ్రీశైలం మల్లన్నకు చీరాల చేనేత తలపాగా మహాశివరాత్రి రోజు అలంకరణ



సుబ్బారావు తండ్రి వెంకటేశ్వర్లు అరవై సంవత్సరాలు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు, ఆయన మరణానంతరం నాలుగవ తరానికి చెందిన సుబ్బారావు ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. పృథ్వి వంశస్థులు గత 150 సంవత్సరములకు పైగా తలపాగా తయారుచేసి దేవస్థానానికి సమర్పించటం, శ్రీశైలం శిఖరానికి అలంకరించటం ఆనవాయితీగా జరుగుతుందని పృధ్వి వంశానికి చెందిన వృద్ధులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం రోజున అలంకరణ కార్యక్రమంలో పృథ్వి వంశానికి చెందిన సుమారు 40 మంది రక్తసంబంధీకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు.

# సాగర తీరంలో సందడి..!

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా, సందర్శకులకు సరికొత్త అనుభూతి కలిగించేలా ఈ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దామచర్ల సత్య మాట్లాడుతూ పాకాల బీచ్ కు మెరుగైన రవాణా సదుపాయం కల్పించేలా జాతీయ రహదారి నుంచి నేరుగా నాలుగు కిలో మీటర్లు డబల్ లైన్ రోడ్డు వేసేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ మన సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ బీచ్ ను అభివృద్ధి చేస్తామన్నారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆహ్లాదం కోసం ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా స్థానికంగా ఉన్న పాకల బీచ్ ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ టూరిస్ట్ డెస్టినేషన్ గా మార్చాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఈ బీచ్ ను కూడా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆహ్లాదాన్ని కూడా అందించాలన్నది తమ లక్ష్యం అన్నారు. ఈ దిశగా ప్రత్యేక టూరిజం పాలసీని కూడా ప్రభుత్వం



రూపొందించిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు.
































# రాజనీతి దురంధురడు దామోదరం సంజీవయ్య

# సంజీవయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి

## కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలి నీలం నాగేంద్ర డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**
ముఖ్యమంత్రులకు ఆంధ్ర ప్రదేశ్ తోలి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య రాజకీయ జీవితం ఆదర్శనీయమం అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రం నివాళులు అర్పించారు. శనివారం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105 జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్ర మాట్లాడుతు అంటరానితనం, అవమానాలని ఎదుర్కొని, న్యాయవిద్య అభ్యసించి మద్రాస్ రాష్ట్రంలో 1952లో ఎమ్మెల్యేగా ఎన్నికై తదుపరి మంత్రిగా కొనసాగారన్నారు. కర్నూలు జిల్లా పెద్దపాడులో జన్మించిన నిరుపేద నిజాయితి రాజకీయ జీవితానికి మెచ్చి 1960లో కాంగ్రేస్ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ తోలి దళిత ముఖ్యమంత్రిగా నియమించింది అన్నారు. రాష్ట్ర చరిత్రలో వృధాప్య పెన్షన్ ను ప్రవేశపెట్టిన మానవతావాది దామోదరం సంజీవయ్య అని అన్నారు. యస్ సి, యస్ టి, బిసి ఉద్యోగస్తుల ప్రమోషన్లో రీసర్వేషన్ ప్రవేశపెట్టిన దళిత బంధువు దామోదరం మాత్రమే అన్నారు. కార్మికులకు ప్రతి సంవత్సరం బోనస్ ప్రవేశపెట్టి కార్మిక శాఖామంత్రిగా కాంట్రాక్టు ఉద్యోగుల రక్షణ కోసం కాంట్రాక్ట్ లేబర్ చట్టం 1970లో తీసుకొచ్చిన కార్మిక వర్గ కిరీట దారి దామోదర సంజీవయ్య అని అన్నారు. రాష్ట్రంలో ఆరు లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు పేదలకు పంచారు అన్నారు . ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ఉపాధ్యాయులకు పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిన చరిత్ర సంజీవయ్యదే అన్నారు. యస్సి , యస్టి, బిసిలకు రీసర్వేషన్ పెంచిన సామాజిక న్యాయ ముఖ్యమంత్రి సంజీవయ్య అని అన్నారు. ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డి తీసేసిన కాపు రీసర్వేషన్ ను మరలా ప్రవేశపెట్టిన దళిత ముఖ్యమంత్రి సంజీవయ్యే అన్నారు. అఖిలభారత జాతీయ కాంగ్రేస్ అధ్యక్షుడుగా ఎన్నికై రెండోసారి కూడా అద్యక్షపదవిని అలంకరించిన తోలి దళితుడు దామోదర సంజీవయ్యే అని అన్నారు. అగ్రకుల రాజకీయ వైకుంఠపాళిలో దళిత రాజకీయ సంజీవని దామోదర సంజీవయ్య బలైయ్యారు అని నీలం నాగేంద్రరావు అన్నారు. 1972 మే 7వ తేదీన అఖిలభారత కాంగ్రేస్ అధ్యక్షుడుగా ఉంటూ 51 ఏళ్లకే సంజీవయ్య అకాలమరణం చెందేరు అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో అసంబ్లీకి రిక్షాలో వెళ్లిన చరిత్ర సంజీవయ్య సొంతం అన్నారు. ఇప్పటికి సొంత ఊరు పెద్దపాడులో రేకుల షెడ్ తప్ప ఆస్తులు ఏవి సంపాదించని సంజీవయ్య రాజకీయ జీవితం నేటి ముఖ్యమంత్రులకు ఆదర్శప్రాయం కావాలన్నారు. కడప జిల్లాకు వైస్సార్ జిల్లా, నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు జిల్లా, కృష్ణకు ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టినట్లే కూటమి ప్రభుత్వం దామోదర సంజీవయ్య పుట్టిన కర్నూలు జిల్లాకు దామోదర సంజీవయ్య జిల్లాగా పేరు పెట్టాలన్నారు. భారతదేశ ప్రస్తుతం స్కామ్లు , స్కీములతో జైలుకెళ్తున్న ముఖ్యమంత్రులు అందరు దామోదరం సంజీవయ్య రాజకీయ జీవితాన్ని పాఠ్యంశంగా ప్రవేశపెట్టాలని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి , వివిధ సంఘాల నాయకులు, న్యాయవాది చేబ్రోలు సృజన్ రాజ్, చప్పిడి కోటేశ్వరరావు, దేవరపల్లి రవణయ్య, మేడికొండ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ముక్తీశ్వర ఆలయాన్ని పరిశీలించిన జెసి









**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఫిబ్రవరి 14)**
మండలంలోని మోక్షగుండం గ్రామంలో వెలసిన ముక్తీశ్వర ఆలయాన్ని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. శివరాత్రి సందర్భంగా ఆదివారం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని దేవస్థానం సిబ్బంది ఆదేశించారు. ముందుగా ఆలయ పరిసరాలను, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం వంటి వాటిపై వారికి ప్రత్యేక సూచనలు ఇచ్చారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట తహసిల్దార్ జితేంద్ర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## హరిబాబు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



**(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, ఫిబ్రవరి 14)**
ఇంకొల్లు జిల్లా పరిషత్ పాఠశాల మాజీ చైర్మన్ తూమాటి హరిబాబు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణవార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. హరిబాబు విద్యా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఏలూరి కొనియాడారు. జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. పేద విద్యార్థుల చదువుకు సహకరించడం, పాఠశాల సౌకర్యాల మెరుగుదలకు కృషి చేయడం ద్వారా మంచి పేరు సంపాదించుకున్నారని గుర్తుచేశారు.హరిబాబు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆయన మృతి ఈ ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి భగవంతుడు ధైర్యం, మనోబలం ప్రసాదించాలని ప్రార్థించారు.

## పుల్వామా దాడిలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులర్పించిన ఎస్ఎస్ఎన్ వాలంటీర్లు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**
స్థానిక ముంగమూరు రోడ్లోని డిగ్రీ కళాశాల వాలంటీర్లు జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా సంతాప దినం జరిగినట్లు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "2019 ఫిబ్రవరి 14 న సాయంత్రం 4 గంటల సమయంలో జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఉగ్రదాడి దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఈ దాడిలో సీఆర్పీఎఫ్ సిబ్బంది పై పాకిస్తాన్ కి చెందిన ఉగ్రవాద సంస్థ దాడి జరపగా షుమారు 45 మంది భారత జవాన్లు వీర మరణం పొందారని ఈ దాడి దేశ చరిత్రలో ఒక విషాద ఘట్టమని, వీర మరణం పొందిన జవానుల త్యాగం ఎప్పటికీ మరచిపోలేనిదని, దేశ ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సంకల్పించారు. అనంతరం వాలంటర్లచే వీర మరణం పొందిన జవానులకు కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించి వీర మరణం పొందిన వారి ఫోటోలతో వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీూ ప్రోగ్రాం అధికారులు టీ. రాజేంద్ర బాబు, పీ. నీలిమ బి శ్యామల వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు శ్రీకాంత్,పూర్ణ చంద్రరావు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మా రిటైర్మెంట్ బకాయిలు ఎక్కడ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 14)**
పొదిలి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం నందు శనివారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కె ఎలమందరెడ్డి అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశము నందు పొదిలి తాలూకా విశ్రాంత ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని 30 శాతం ఐఆర్ ప్రకటించాలని అడిషనల్ క్వాంటం 10 శాతం చేయాలని పెండింగ్ లో ఉన్న మూడు డిఎలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల మీడియా కన్వీనర్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ రిటైర్ అయి రెండు సంవత్సరాలు గడుస్తున్న రావాల్సిన ప్రావిడెంట్ ఫండ్ గ్రాడ్యుటీ సెలవు బకాయిలు ఒక్క రూపాయి కూడా రాకపోవడం చాలా బాధాకరమని 30 నుండి 40 సంవత్సరాలు భవిష్యత్ అవసరాల కోసం పిల్లల పెళ్లిళ్ల కోసం ఇంటి నిర్మాణం కోసం మేము దాచుకున్న ప్రావిడెంట్ డబ్బు సంవత్సరాల తరబడి ప్రభుత్వం నుండి అందుకోలేకపోవడం చాలా దారుణమని చాలా బాధాకరమని తెలిపారు. వాటి గురించి సమాచారం అందించే నాధుడే లేడని ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతూ హెల్త్ కార్డులు పనిచేయక కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స పొందలేక చాలామంది మధ్యలోనే చనిపోతున్నారు. చనిపోక ముందే మా ప్రావిడెంట్ ఫండ్ డబ్బు గ్రాడ్యుటి సెలవు బకాయిలు చెల్లించాలని కన్వీనర్ దాసరి గురుస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి కోశాధికారి, చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, కార్యదర్శి మోహన్రావు, రామకృష్ణ, సుబ్బారెడ్డి, మహిళా కార్యదర్శి దానమ్మ, సుదర్శన్రెడ్డి, పలువురు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.







# సంజీవయ్య స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలి

## జేసీ శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 14)**
మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో ఆయన 105 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినప్పటికీ పట్టుదలతో చదివి దేశంలోనే మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి అయ్యారని వివరించారు. బడుగు బలహీన వర్గాల కోసం కోసం ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమన్నారు. అదేవిధంగా కాపులకు ప్రత్యేక రిజర్వేషన్ కృషి చేసిన ఘనత కూడా ఆయన దేనని కొనియాడారు. విద్యార్థులుగా భవిష్యత్తును తీర్చిదిద్దు కావాల్సిన బాధ్యతలపై తల్లిదండ్రులపై కాకుండా మీ పైనే ఉందన్నారు. దళితులు అంటే కొన్నిచోట్ల ఇప్పటికి చిన్నచూపు ఉందన్నారు. ప్రభుత్వం కనిపిస్తున్న కల్పిస్తున్న అవకాశాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రాహుల్, మార్కాపురం తహసీల్దార్ చిరంజీవి, పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, సచివాలయ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మహా పుణ్యక్షేత్రం సంగమేశ్వర స్వామి దేవస్థానం









**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 14)**

మండలంలోని చెన్నిపాడు గ్రామ సమీపంలో స్వయంభుగా వెలిసిన సంగమేశ్వర స్వామి శ్రీ సంగమేశ్వర మహా పుణ్యక్షేత్రం కలదు. 14వ శతాబ్దంలో కాటమరాజు పరిపాలన జరుగుతున్నది. కాటమరాజు సేవకులు గోవుల మందలను మాకేరు, పాలేరు మధ్య ప్రాంతమున గోవుల మందల దొడ్లను ఏర్పాటు చేసుకొని గోవులను మేపుకొనుచుండేవారు. ఈ మందలో నుండి ఒక గోవు శ్రీ స్వామివారి పుట్ట వద్దకు వెళ్లి పాలు ఇస్తూ ఉన్నది. కొన్ని రోజులు గమనించిన కాపరిరాజు కి విషయం తెలియపరిచారు. రాజు ఎవరో తస్కరులై ఉంటారు, వారిని బంధించండి అని చెప్పారు. పాలు ఇచ్చు సమయంలో రాజు బటులు పుట్ట వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో పుట్టలో ఉన్నటువంటి స్వామి వారు సర్పరూపమున క్షీరము సేవించుచున్నారు. దానిని చూసిన బటులు సర్పము గోవును కాటు వేయిచున్నదని భ్రమించి గొడ్డలితో సర్పమును కొట్టినారు. మరుక్షణం కొట్టిన వారు అంధులైనారు. అది తెలుసుకున్న కాటమరాజు పరివారంతో పుట్ట వద్దకు చేరుకొని మన్నించమని స్వామివారిని వేడుకొని పుట్టకు నీటితో అభిషేకం చేశారు. పుట్ట కరిగిపోయి స్వామి వారు లింగ రూపమున దర్శనమిచ్చారు. తిరిగి వారికి కంటిచూపు వచ్చింది. అప్పుడు ఆ పుట్ట వద్ద గర్భాలయం నిర్మించి స్వామివారికి పూజలు చేయడం ప్రారంభించారు. మాకేరు, పాలేరు వాగుల సంగమ ప్రాంతమున స్వయంభుగా వెలిసినందున శ్రీ సంగమేశ్వర స్వామిగా నామకరణం జరిగింది. గొడ్డలి వేటుకు తెగిపోయినటువంటి తరుగు స్వామివారి ముఖము పైన ఇప్పటికి చూడవచ్చును. కాటమరాజు పరిపాలన తర్వాత చుండి రాజుల పరిపాలనలో గర్భాలయం ముందు భాగమున విశ్రాంతి మండపము రాతి స్తంభాలతో నిర్మించారు. ఆలయ వృద్ధి ధూప, దీప నైవేద్యాలకు పనివారికి మాణ్యాలు ఏర్పాటు చేశారు. పురాతన పుట్ట ఇప్పుడు కూడా గర్భాలయమును ఆనుకొని ఉన్నది. ప్రస్తుతం వచ్చు కవులతో స్వామివారికి పూజ కైంకర్యాలు నిర్వహిస్తున్నారు.

మహాశివరాత్రికి పూజ కార్యక్రమాలు..

మహా శివరాత్రి సందర్భంగా సంగమేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమాలు 15వ తేదీ ఉదయం మహాగణపతి పూజ, పుణ్యహవాచనం, రుద్ర హోమం, బలిహరణ, ప్రత్యేక అభిషేకాలు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలమందు శ్రీ స్వామివారి అభిషేకం, కళ్యాణం మహోత్సవం నిర్వహించును. 16వ తేదీ మహాగణపతి పూజ, పుణ్యాహవాచకం, హోమం, ఆలయ బలిహరణ, గ్రామ బలి, గంగ సర్వమంగళంభ సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వారి గ్రామోత్సవం. సాయంత్రం మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, హోమం. 17వ తేదీ మహాగణపతి పూజ, పుణ్యహవాచనం, హోమం, బలిహరణ, ఆర్యవైశ్య అన్నదాన సత్రం వారిచే స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, తీర్థ ప్రసాద వితరణ జరుగును. సాయంత్రం మహాగణపతి పూజ పుణ్యహవాచనం, హోమం, ఆలయ బలిహరణ జరుగును. 18వ తేదీ మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, వసంతోత్సవం, హోమం, ఆలయ బలిహరణ, గ్రామ బలి, గ్రామస్థవం, బ్రాహ్మణ అన్నదాన సత్రం వారిచే శ్రీ స్వామివారికి మహాన్యాన పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి సహస్రనామార్చన, చక్రస్నానం తీర్థ ప్రసాద వితరణ. సాయంత్రం మహాగణపతి పూజ, పుణ్య హవాచనం, హోమం, ధ్వజ ఆరోహణ, మూగ బలిహరణ, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ జరుగును.

బస్సు రూటు..

కందుకూరు నుండి సంగమేశ్వరం వరకు, పొదిలి-కందుకూరు వయా సంగమేశ్వరం. కనిగిరి-కందుకూరు వయా చెన్నుపాడు రోడ్డు వరకు బస్సు సౌకర్యం కలదు. 15వ తేదీ రాత్రి శ్రీ సరస్వతి నాట్యమండలి, కందుకూరు వారిచే సత్య హరిచంద్ర పూర్తి నాటకం ప్రదర్శించబడును. ఆలయ సమీపంలో భక్తులకు అన్నదాన సత్రం సౌకర్యం కలదు.

## ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా పూజలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**

నగరంలో వెలిసిన శ్రీ గంగాభవాని పార్వతీ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారికి ఉదయం ప్రాతకాల అర్చన. అనంతరం స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, సాయంత్రం 7.00 గంటలకు భజన కార్యక్రమం అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పరమేశ్వరుడు లింగరూపంలో దర్శనమిచ్చిన సమయం అనగా లింగోద్భవకాల సమయంలో స్వామివారికి మహన్యాస పూర్వక పంచామృత సహిత విశేష ద్రవ్యాలతో రుద్రాభిషేకం అభిషేకం నిర్వహించిన అనంతరం స్వామివారికి .మహానైవేద్యం .సప్త హారతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులందరూ కూడా స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని నేరెళ్ళ కార్తీక్ తెలిపారు.

## మేకల హనుమంతరావును సన్మానించిన పలువురు నేతలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**

బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ఎంపీపీ ల సంగం అధ్యక్షులు మేకల హనుమంతరావు యాదవ్‌ను మండల నాయకులు సత్కరించారు. పెద్ద దోర్నాలలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని శ్రీశైలం వెళ్తున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మేకల హనుమంతరావు యాదవ్‌ను మార్గమధ్యలో దోర్నాలలో మండల నాయకులు, కూటమి నాయకులు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి హనుమంతరావు యాదవ్‌ను బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి, ఏలూరు రామచంద్రరెడ్డి, గంటా రమణారెడ్డి, దోర్నాల ఎంపీపీ భర్త గుమ్మా పద్మజ యల్లేష్, బట్టు సుధాకర్‌రెడ్డి, బిజెపి నాయకులు తశీగిరాల అశోక్‌రెడ్డి, శాలువులతో, పూలమాలతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తంగిరాల అశోకరెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

### మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 14)**

ఓం నమః శివాయ..శాంతాయ.. కారణత్రయ.. హేతవే నివేదయామి చాత్మానం.. త్వం గతి పరమేశ్వర అజ్ఞానాంధకారాన్ని తొలగించే జ్యోతి శివుడు, మనసుకు శాంతి జీవితానికి దిశ ప్రసాదించే దైవం శివుడు, భోళేశంకరుని కృపాకటాక్షాలు మీ కుటుంబాలపై ఎల్లప్పుడూ నిలిచి, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో మీ జీవితం నిండిపోవాలని మనస్ఫూర్తిగా ఆ పరమేశ్వరుడు ఆశీర్వాదం మీ పైన ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా, మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

### పోతినేని శ్రీనివాసరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**

ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. శివ పార్వతుల కళ్యాణం లోక కళ్యాణమని పేర్కొన్నారు. ఉపవాసాలు, రాత్రిపూట జాగారాలతో ఆ పరమ శివుడిని పూజిస్తే అందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో మహా శివరాత్రి ఒకటి అని, హరహర మహాదేవ.. శంభోశంకర అంటూ భక్తుల నినాదాలతో దేవాలయాలు మార్మోగుతూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూన్నని తెలిపారు.

# పాకల బీచ్ ఫెస్టివల్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

### ఏర్పాట్లను పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

### సురక్షితంగా, శాంతియుతంగా

### ఫెస్టివల్ నిర్వహణకు పోలీస్ శాఖ సమగ్ర ప్రణాళిక





**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 14)**

సింగరాయకొండ మండలంలోని పాకల బీచ్ వద్ద నిర్వహిస్తున్న పాకల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసు శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. ఈ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు శనివారం స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఫెస్టివల్ ప్రాంగణమంతా సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ నిఘా ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు తెలియచేస్తున్నారు. ఫెస్టివల్‌కు అధిక సంఖ్యలో సందర్శకులు రానున్న నేపథ్యంలో బీచ్ ప్రాంతం, ప్రధాన కార్యక్రమ వేదికలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, పరిసర ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను కేటాయించటం జరిగింది. ట్రాఫిక్ రద్దీ నివారణకు ప్రత్యేక పార్కింగ్ ప్రణాళిక రూపొందించి, అవసరమైన చోట్ల వాహనాల దారి మళ్లింపు చర్యలు అమలు చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. సముద్ర స్నానాల భద్రత దృష్ట్యా నియంత్రిత ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లోనే స్నానాలకు అనుమతి ఇస్తున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో స్పష్టమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతా సూచనలు తెలియచేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం ప్రత్యేక రెస్క్యూ ఏర్పాట్లు చేశారు. ఫెస్టివల్‌లో నిర్వహిస్తున్న సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు, ప్రత్యేక రైడ్స్, వివిధ ఆహార స్టాళ్లు మరియు అలంకరణల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నందున, పోలీసు శాఖ జారీ చేసిన సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారం, సమన్వయంతో పాకల బీచ్ ఫెస్టివల్‌ను సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నట్లు ఎస్పీ గారు తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హజరత్తయ్య, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, తాలూకా సీఐ విజయకృష్ణ, డీటీసీ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, సింగరాయకొండ ఎస్ఐ బి మహేంద్ర, టంగుటూరు ఎస్ఐ నాగమలేశ్వరరావు, జరుగుమల్లి ఎస్ఐ బి మహేంద్ర, ఇతర ఎస్ఐలు, ఏఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.





## ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్ర బడ్జెట్

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం భవిష్యత్ కు ఒక బ్లూ ప్రింట్‌గా రాష్ట్ర బడ్జెట్ ఉందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇది కేవలం గణాంకాల పుస్తకం కాదు. అంకెల గారడీ కాదు. కోట్లాదిమంది ప్రజల జీవితాలలో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్. మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పా చేసిన బడ్జెట్ ఇది. రాష్ట్ర భవిష్యత్‌కు స్పష్టమైన దశను, దిశను చూపే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం, ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెటు ను కూటమి ప్రభుత్వం రూపొందించడం జరిగింది. ప్రజల జీవితాలలో నిజమైన మార్పు వచ్చేలా ఈ బడ్జెట్ ఉంది. బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా, వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయితీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సముచిత ప్రాధాన్యత ఇచ్చింది.సంక్షేమానికి గత ఏడాది రూ.41,726 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ.53,190 కోట్లు కేటాయించడం జరిగింది.మొత్తం సంక్షేమానికి రూ.91,527 కోట్లు కేటాయించడం జరిగింది.సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. సాగునీటి ప్రాజెక్టులకు ఈ ఏడాది బడ్జెట్లో రూ.18,224 కోట్లు కేటాయించడం జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే రూ.4 వేల కోట్లు అధికంగా కేటాయించడం జరిగింది. గత ఏడాది బడ్జెట్లో ఇళ్ల నిర్మాణానికి రూ.2 వేల కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.6,357 కోట్లు కేటాయించడం జరిగింది. కూటమి ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది. విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు దోహదపడుతుందని తెలియజేసారు.

# సీఎం చంద్రబాబు దార్శనికత రాష్ట్రానికి "సరికొత్త శకం"

## విధ్వంసం నుంచి వికాసం దిశగా

## రైతు రాజ్యమే కూటమి లక్ష్యం

## రైతు శ్రమకు తగిన న్యాయం

## మార్కెట్‌లో గిట్టుబాటు ధరే భరోసా

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఫిబ్రవరి 14)**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత రాష్ట్రాన్ని సరికొత్త శకంలోకి తీసుకెళ్తోందని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమాలను జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించాలన్న మా దృఢ సంకల్పానికి ఈ బడ్జెట్ ప్రతీక, ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా రూపొందించిన ఈ బడ్జెట్ నిజమైన అభివృద్ధి రోడ్డు మ్యాప్ అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బడ్జెట్ పై ఆయన ప్రసంగించారు. బడ్జెట్లో ప్రతిపాదించిన ప్రతి రూపాయి ప్రజల జీవితాల్లో వెలుగు నింపడానికే కేటాయించ బడుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టినా, కూటమి ప్రభుత్వం నిర్మాణాత్మక విధానాలతో 2024 జూన్ నుంచి ఈ 20 నెలల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని వెల్లడించారు. 2019–24 మధ్య 10.3%కి పడిపోయిన వృద్ధి రేటును 2024–25లో 11.75%కి పెంచడం మా పాలన సామర్థ్యానికి నిదర్శనం అని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. డీప్ టెక్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తూ "ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్యంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.

### వ్యవసాయం బలపడితేనే రాష్ట్రం సుభిక్షం...

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వ్యవసాయం. వ్యవసాయం లాభసాటిగా మారితేనే రైతు బలపడతాడని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతు బలపడితేనే రాష్ట్రం ఆర్థికంగా బలపడుతుందని రైతును రాజుగా నిలబెట్టాలన్నదే మా సంకల్పం అన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా వ్యవసాయ రంగంలో 15% వార్షిక వృద్ధి లక్ష్యంగా 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83%గా నమోదైందని దేశ వ్యవసాయ ఉత్పత్తిలో ఏపీ వాటా 10% ఉండడం గర్వకారణం అన్నారు.

### రైతన్న మీకోసం–సమగ్ర మద్దతు

రైతు సంక్షేమం కోసం "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి రైతు కుటుంబానికి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద ఏటా రూ.20,000 చెల్లిస్తున్నట్లు చెప్పారు.ధాన్యం సేకరణలో పాత బకాయిల చెల్లింపు,46.59 లక్షల రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ యూనిక్ ఐడీ,6 లక్షల భూసార పత్రాల పంపిణీ, 1,250 మెట్రిక్ టన్నుల సూక్ష్మ పోషకాల ఉచిత సరఫరా,పొలం పిలుస్తోంది" ద్వారా 18 లక్షల మందికి సేవలు అందిస్తున్నామని చెప్పారు.

### అగ్రిటెక్–ఆధునిక వ్యవసాయం

డీప్ టెక్నాలజీ, ఏఐ, డ్రోన్స్, ఐఓటీ వినియోగంతో వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నామని అన్నారు.40 లక్షల మందికి 5 కోట్ల ఎస్ఎంఎస్‌ల ద్వారా పంట ఆరోగ్య సూచనలు, డిమాండ్ ఆధారిత అధిక ఆదాయం ఇచ్చే పంటలకు ప్రోత్సాహం,పంట కోత అనంతర నష్టాల తగ్గింపు చర్యలు,50% రాయితీతో రూ.136.62 కోట్ల యంత్రాల పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

### ప్రకృతి వ్యవసాయం–ఆరోగ్యకర ఆహారం

రసాయన అవశేషాలు లేని అధిక పోషక విలువల ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యంగా 8,357 గ్రామాల్లో ఏపీసీఎన్ఎఫ్ అమలు చేస్తున్నామన్నారు. సేంద్రీయ ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం ఇస్తున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ల నిర్వహణకు రూ.4.66 కోట్లు ప్రతిపాదనలు చేశామన్నారు.

### మార్కెట్‌లో రైతుకు రక్షణ కవచం

"రైతు శ్రమ దోపిడీకి గురి కాకూడదు... ఆయన శ్రమ సంపదగా మారాలి" అన్నది మా ప్రభుత్వ ధ్యేయం అన్నారు.రైతు పండించిన పంటకు సరైన ధర రావాలంటే మార్కెట్ వ్యవస్థ బలపడాలన్నారు. రాష్ట్రంలో 129 రైతు బజార్లు,మరో 11 రైతు బజార్లు పురోగతిలో ఉన్నాయన్నారు.డిజిటల్ రైతు బజార్ల ద్వారా ఇంటివద్దకే సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. రూ.5.92 కోట్లతో 25 రైతు బజార్ల ఆధునికీకరణ చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం చర్యలతో రైతు ఉత్పత్తులకు నాణ్యత, పారదర్శకత, నమ్మకాన్ని పెంచిందన్నారు.

### ధరల స్థిరీకరణ–నష్టరహిత భరోసా

గత 20 నెలల్లో ఏ పంట ధర పడిపోయినా రైతు నష్టపోకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం దృఢంగా నిలిచిందన్నారు.ధరల స్థిరీకరణకు రూ.300 కోట్లు కేటాయింపు చేసామని,అవసరాన్ని బట్టి రూ.588 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్ననల్ల బర్లీ పొగాకు రైతుల కోసం రూ.240 కోట్లు విడుదల చేసి దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతుకు అండగా నిలిచిన ప్రభుత్వం అన్నారు.

2026--27 సంవత్సరానికి ధరల స్థిరీకరణ నిధిగా రూ.500 కోట్లు ప్రతిపాదించాం. అవసరమైతే అదనంగా ఎంతైనా ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ బడ్జెట్ కేవలం లెక్కల పత్రం కాదు... ఇది రైతు జీవితాన్ని మార్చే సంకల్ప పత్రం అన్నారు. విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తూ, రైతు శ్రమకు గౌరవం, మార్కెట్‌లో న్యాయం, ఆదాయంలో భద్రత కల్పించడమే మా లక్ష్యం అన్నారు. స్వర్ణాంధ్ర 2047 సాధనలో వ్యవసాయమే ప్రధాన శక్తి గా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెడికల్ డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు చేపట్టాలి



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 14)**
రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని కోరుతూ సిపిఐ పిలుపు మేరకు శనివారం బద్వేల్ పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి పూల అంగళ్ల వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేసే మెడికల్ ఫార్మా మాఫియాను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. ఔషధాల పేరుతో నకిలీ, నిషేధిత మందులను విక్రయిస్తున్న బోగస్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ మెడికల్ డ్రగ్స్ మాఫియాను నియంత్రించడంలో విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. విదేశాల్లో నిషేధితమైన కొన్ని ఔషధాలు దేశంలో అనుమతులతో విక్రయించబడుతున్నాయని, చిన్నారులకు హానికరమైన టానిక్‌ల విక్రయంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుమారు 60 వేల మెడికల్ షాపులు ఉన్నాయని, అందులో అనుభవం లేని వ్యక్తులు కూడా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. బోగస్ ఫార్మసీ సర్టిఫికెట్లపై ప్రభుత్వం దర్యాప్తు చేయాలని, అనుమతులు లేని మెడికల్ షాపులు, క్లినికల్ ల్యాబ్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బద్వేల్ పట్టణంలో డయాగ్నస్టిక్ సెంటర్ల పేరుతో అనధికార వైద్య సేవలు అందిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు, వైద్యశాఖ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ ధర్నాలో సిపిఐ నాయకులు పిడుగు మస్తాన్, బాలు, ఇమ్మానియేల్, పి.వి. రమణ, పడిగే వెంకటరమణ, రవికుమార్, విజయమ్మ, పెంచలయ్య, సునీల్, నాగరాజు, చెన్నయ్య, నాగేష్, జి.ఎల్. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు

## డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 14)**
రాష్ట్ర ప్రభుత్వం 2026– 2027లో నిరుద్యోగ యువతీ యువకులకు అన్యాయం జరిగిందని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఎన్నికల హామీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన తనయుడు లోకేష్ ఇద్దరు అధికారంలోకి వస్తే ప్రతి నిరుద్యోగ యువతీ యువకులకు రూ.3,000లు భృతి కల్పిస్తామని చెప్పి నిరుద్యోగ ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు అధికారంలోకి రెండు సంవత్సరాలు అవుతుంది ఇప్పటికీ నిరుద్యోగులకు భృతిపై అతీగతి లేదన్నారు కనీసం ఈ బడ్జెట్ లో అయినా నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించి ప్రతి నిరుద్యోగికి రూ.3,000 రూపాయలు నిరుద్యోగ భృతి అమలు అవుతుంది అని ఆశగా ఎదురు చూస్తే వారికి నిరాశే మిగిలింది అన్నారు యువజన క్రీడలకు కేవలం రూ.438 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇది ఏ మాత్రం సరిపోదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఒలంపిక్స్ నిర్వహిస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంతాలలో క్రీడా మైదానాలు అభివృద్ధి లేదని క్రీడా వికాస కేంద్రాలలో పరికరాలు లేవని కోచ్‌లు లేరని పాఠశాలలో క్రీడా సామాగ్రి లేవని అన్నారు ఇవన్నీ తక్కువ బడ్జెట్‌కు ఏ మాత్రం సరిపోవన్నారు. అలాగే ప్రతి ఏడాది కనీసం కేటాయించిన నిధులు ఖర్చు చేసిన కొద్ది మేరకే ఉపయోగం ఉండేదన్నారు. ఇప్పుడైనా క్రీడలకు యువతకు బడ్జెట్లో నిధులు పెంచాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3,000లు హామీకి నిధులు కేటాయించాలని డివైఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు అందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.


# మహాశివరాత్రి శుభాకాంక్షలు

## ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**
ఆనాడు లింగ రూపంలో శివుడు జన్మించాడు గనుక మహాశివరాత్రిగా పేరు గాంచినది. శివుడు గరళం మ్రింగి మానవాళిని కాపాడిన, శివపార్వతుల కల్యాణం రోజు మాఘ బహుళ చతుర్ధశిని మహాశివరాత్రిగా దేశ ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. మన దేశంలోని శైవక్షేత్రాలలో ప్రసిద్ధ ద్వాదశ జ్యోతిర్లింగ, పంచకేదార, పంచారామ క్షేత్రాలతోపాటు దాదాపు అన్ని గ్రామాలలో, పెక్కు విదేశాలలో కూడా పురాతన, ఆధునిక శివాలయాలు వున్నవి. ఈ మహాశివరాత్రి పర్వదినం రోజున ప్రకాశం, మార్కాపురం జిల్లాల ప్రజలు సనాతన, సాంప్రదాయబద్ధమైన ఉపవాస, జాగరణ దీక్షలు, నదీ స్నానాలు, దానధర్మాలతో శివకేశవులను భక్తి శ్రద్ధలతో పూజించి సకల శుభాలు పొందాలని కోరుతూ ప్రజలందరికీ ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలో పాల్గొన్న బొమ్మనబోయిన



**(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, ఫిబ్రవరి 14)**
మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలో రాష్ట్ర కనీస వేతన సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), భైరవకోన చైర్మన్ ఎ శ్యామ్ సుందరరాజు, నారాయణస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మినేని అదినారాయణ, పిఏసిఎస్ చైర్మన్ సిహెచ్ వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు మాలకొండయ్య, కోనంగి వెంకట కొండయ్య, పోకల మాల్యాద్రి, బొర్రాజు పెద నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్



**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 14)**
పామూరు పట్టణంలోని అంకాలమ్మ స్ట్రీట్ చిల్లచెట్లలో పేకాట ఆడుతున్న వారి పై పామూరు ఎస్ఐ తన సిబ్బందితో రైడ్ చేసి 7 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.45,150లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## నియోజకవర్గంలో పులి సంచారం

**(షణ్ముఖ వెలుగు, ఉదయగిరి, ఫిబ్రవరి 14)**
నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో పులి తిరుగుతుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉదయగిరి పోలీసులు హెచ్చరికలు జారీ చేసారు. సీతారామపురం పోలీసు స్టేషన్ పరిధిలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఘటిక సిద్దేశ్వర స్వామి ఆలయంకు వెళ్ళే భక్తులు ఒంటరిగా వెళ్లొద్దని, పులి సంచారంతో పాటు ఎలుగుబంట్లు, విషసర్పాలు సంచారం ఉండే అవకాశంతో ప్రజలు ఒంటిరిగా వెళ్లొద్దని సూచించారు. శివరాత్రి సందర్భంగా ఫారెస్ట్‌లో ఉన్న ఈ ఘటిక సిద్దేశ్వరస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వెళ్ళే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు.

## జిరాక్స్ మిషన్ బహూకరించిన కళాశాల పూర్వ విద్యార్థులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 14)**
ప్రభుత్వ జూనియర్ కళాశాల పొదిలి నందు 1976–78 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి శనివారం కళాశాలకు రూ.30 వేలు విలువ కలిగిన జిరాక్స్ మెషిన్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె వాసుదేవ్, పూర్వ విద్యార్థులు మారుతి రాంప్రసాద్, మేడా చిన సుబ్బారావు, కాటూరి శ్రీరాములు, శ్రీధర్, వి వెంకటేశ్వరరావు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మీ లాంటి పూర్వ విద్యార్థుల ప్రోత్సాహంతో కళాశాలను మరింత అభివృద్ధిపథంలోకి నడిపిస్తామన్నారు. ఈ సందర్భంగా వారికి కళాశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)**
సృష్టిలయకారుడు.. మూలాధారుడు.. ఆది దేవుడిగా.. సర్వజ్ఞునుడుగా భోళాశంకరుడుగా.. పరమశివుడుగా కీర్తింపబడే పరమాత్మయే పరమ శివుడు ఈ శివరాత్రి భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని.. శివ నామస్మరణతో పరమేశ్వరుని కొలిస్తే సకల కోరికలు సిద్ధిస్తాయని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు శివరాత్రి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన జేసీ





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 14)
దోర్నాలలోని శ్రీశైలం రోడ్డులో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీశైలం వెళ్లే భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీశైలం వెళ్లే భక్తులకు ఉచిత మందులు పంపిణీ చేసి ట్రస్ట్ సభ్యులను అభినందించారు. పవిత్రమైన పండుగ వేళ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. మరింతమంది ఇటువంటి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పి నాగరాజు, బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఏలూరు రామచంద్రారెడ్డి, ఇతర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పొదిలి ఎస్ఐ రాజేష్‌ను సత్కరించిన తెలుగు యువత





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 14)
పొదిలి ఎస్ఐ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన సూరెడ్డి రాజేష్‌ను శనివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున ఆధ్వర్యంలో యువత ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు అందజేశారు. ఎస్ఐని సత్కరించిన వారిలో రబ్బాని, మాషుక్, సమీర్, మొహమ్మద్, టోని, బాబు, ఖాదర్‌వలి, తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 14)
"బ్రహ్మ మురారి సురార్చిత లింగం...నిర్మల భాషిత శోభిత లింగం...జన్మజ దుఃఖ వినాశక లింగం...తత్ ప్రణమామి సదా శివలింగం".
లయకారుడైన ఆ పరమశివుడిని ఆరాధించే అత్యంత పవిత్రమైన రోజు మహాశివరాత్రి. ఉపవాసాలు, జాగరణలు, ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో మీ ఇంట ఆధ్యాత్మిక ప్రశాంతత జ్ఞాన జ్యోతిలా ప్రకాశించాలి. ఆ భోళాశంకరుడి ఆశీస్సులు మీ కుటుంబం పై అనునిత్యం ఉండాలని కోరుకుంటున్నాను. మీ కుటుంబమంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

# ప్రాణాలతో వ్యాపారం ఆపండి

**నకిలీ మందులతో హత్యలు**
**టెస్టుల పేరుతో దోపిడీ**
**కార్పొరేట్ ఆసుపత్రుల లూటీ**
**నకిలీ మందులు, నాసిరకం మందులపై ప్రత్యేక దాడులు నిర్వహించాలి**
**అద్దె సర్టిఫికెట్లతో మందుల షాపులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**
**మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణ, పిపిపి విధానం వెనక్కి తీసుకోవాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ డిమాండ్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)
ప్రజల ఆరోగ్యం వ్యాపార వస్తువుగా మారకూడదని, జీవించే హక్కు రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కు అని, దానిని కాలరాసే హక్కు ఎవరికీ లేదని, మెడికల్ మాఫియా కు, బోగస్ మందుల దందాకు ముగింపు పలకాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో నకిలీ మెడికల్ మాఫియా కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ధర్నాకు సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న మెడికల్ మాఫియా దందా విపరీత స్థాయికి చేరుకుందన్నారు. నాణ్యతలేని, నకిలీ, సబ్ స్టాండర్డ్ మందులు విచ్చలవిడిగా మార్కెట్లో చలామణి అవుతున్నాయి అన్నారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, ప్రజల జీవించే రాజ్యాంగబద్ధ హక్కుపై ప్రత్యక్ష దాడి అని ధ్వజమెత్తారు. ఫార్మా స్యూటికల్ కంపెనీలు అధిక లాభాల కోసం నాణ్యతను తాకట్టు పెడుతున్నారని, కార్పొరేట్ ఆసుపత్రులు అవసరంలేని టెస్టులు, చేస్తారా చికిత్సలు సూచిస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని, ల్యాబ్ సెంటర్లు వైద్యులతో అవినీతి కమిషన్ల వ్యవస్థను నెలకొల్పి ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నాయని, జగ్గ కంట్రోల్ యంత్రాంగం పర్యవేక్షణలో ఘోర వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భోగస్ మందులపై ప్రత్యేక దళాలతో దాడులు నిర్వహించాలని, నాణ్యత లేని మందుల తయారీ దారులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని, కార్పొరేట్ ఆసుపత్రుల బిల్డింగ్ వ్యవస్థ పై న్యాయమూర్తి ఆధ్వర్యంలో స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని, ల్యాబ్ టెస్ట ధరలను ప్రభుత్వ రేట్లు నిర్దేశించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ల ఖాళీలను వెంటనే భర్తీ చేసి




పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని, జీవన రక్షక మందులను ప్రభుత్వం ఆధ్వర్యంలో తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ వైద్య విద్యారంగంలో ప్రైవేటును అనుమతించరాదని, వైద్య కళాశాలలో పి పి పి విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని అన్నారు. అద్దె సర్టిఫికెట్లతో నిర్వహిస్తున్న మందుల షాపులను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే వీరారెడ్డి, నల్లూరి మురళి, ఎం విజయ, నాయకులు యు ప్రకాష్ రావు, ముత్తన అంజయ్య, నూనె మోహన్‌రావు, కే నాగేశ్వరరావు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీని సందర్శించిన ఇడుపులపాడు జెడ్పీ విద్యార్థులు

## ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన

### ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఫిబ్రవరి 14)
బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గానికి చెందిన ఇడుపులపాడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభను సందర్శించారు. రాష్ట్ర శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించిన విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును సమగ్రంగా తెలుసుకునే అవకాశాన్ని పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లతో ముఖాముఖి నిర్వహించారు. చట్టసభలో చర్చలు ఎలా జరుగుతాయి, ప్రజా సమస్యలను ఎలా ప్రస్తావిస్తారు, నిర్ణయాలు ఎలా తీసుకుంటారు వంటి అంశాలను వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రాజకీయ చైతన్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఇలాంటి అసెంబ్లీ సందర్శనలు విద్యార్థుల్లో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంచడమే కాకుండా, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అసెంబ్లీ సందర్శన పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎం కొండయ్యలతో విద్యార్థులు ఫోటోలు దిగారు.

## మినీ స్టేడియంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 14)
శనివారం ఉదయం మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మినీ స్టేడియంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెసల మస్తాన్ రావు మాట్లాడుతూ... అభివృద్ధి చెందిన దేశాల కాలమానాంలలో పచ్చదనం, పరిశుభ్రత విషయాలలో ముందున్నారని, ముఖ్యంగా అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ దేశాలలో పరిసరాల పరిశుభ్రత చాలా బాగా పాటిస్తున్నారని, రోడ్లమీద చెత్త గాని, చిన్న కాగితం ముక్క గాని కనిపించదని, నదులు,సరస్సులు , పరిశుభ్రంగా ఉంటున్నాయని, మనదేశంలో కూడా చిన్నప్పటి నుంచే పాఠ్యాంశాలలో సివిక్ సెన్స్ మీద సబ్జెక్ట్ పెట్టాలని కోరారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో సుమారు 300 మంది వాకర్స్ మినీ స్టేడియంలో వాక్ చేస్తున్నారని, వీరందరి సహాయ సహకారాలతో గతంలో వాక్ ట్రాక్ బాగు చేయించామని, విశ్రాంతి కొరకు సిమెంట్ బల్లలు దాతలు బహుకరించారని తెలిపారు. అలాగే వాటర్ ఏర్పాటు యోగా,ధ్యానం శిక్షణ తరగతులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ మెంబర్ బొట్లా సుబ్బారావు గారు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో అత్యంత విశాలమైన మంచి వాతావరణంలో ఉన్న మినీ స్టేడియంలో వాకింగ్ చేస్తుంటే చాలా ఆహ్లాదంగా ఉన్నదని, ఈ స్టేడియంలో అసోసియేషన్ ద్వారా స్వచ్ఛభారత్ కార్యక్రమం ఏర్పాటు చేసి వేస్ట్ పేపర్స్, ప్లాస్టిక్ కవర్స్, చెత్త ఏరి వేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్, ముఖ్యంగా 60,70,80 సంవత్సరాలు కలిగిన వృద్ధులు కూడా పాల్గొని కార్యక్రమం చేయటం స్ఫూర్తి దాయకమని తెలిపారు. ఈ మినీ స్టేడియంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి రిటైర్డ్ ఏఈ అప్పలరాజు, అసోసియేషన్ కోశాధికారి రాధాకృష్ణమూర్తి ,ఉద్యోగ సంఘ నాయకులు ఆవుల రాధాకృష్ణ శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ విఆర్ఓ శంకరరెడ్డి, సామాజిక కార్యకర్త పెద్దన్న, రిటైర్డ్ టీచర్ సీతారామయ్య , రిటైర్డ్ జడ్జి రామారావు, కొండయ్య, నాగరాజు, డిప్యూటీ సీఈవో, తదితరులు పాల్గొన్నారు.



## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏజెంటిక్ ఏఐ పై 6 రోజుల వర్క్‌షాప్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 14)
మార్కాపురంలోని కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో "ఏజెంటిక్ ఏఐ" పై 6 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ , ట్రైనింగ్ పార్టనర్ కోజిన్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని మన కళాశాల కార్యదర్శి ఆకాంక్షించారు. విద్యార్థులకు కేవలం థియరీ మాత్రమే కాకుండా, ఇలాంటి అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీలపై అవగాహన కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సెకండ్ బీటెక్ ఏఐఎంఎల్, సీఎస్ఐ ఏఐఎంఎల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ వర్క్‌షాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 9 నుండి 14 వరకు జరిగే ఈ శిక్షణలో విద్యార్థులు ప్రతి రోజూ ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.45 గంటల వరకు నిష్ణాతులైన శిక్షకుల వద్ద మెళకువలు నేర్చుకుంటారని వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణే వారి విజయానికి తొలిమెట్టు అని వైస్ ప్రిన్సిపాల్ గారు పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా హాజరును పకడ్బందీగా నమోదు చేస్తున్నామని, 100% హాజరు ఉన్న విద్యార్థులకు మాత్రమే సర్టిఫికేట్లు అందజేస్తామని స్పష్టం చేశారు. ఏఐఎంఎల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ఏజెంటిక్ ఏఐకి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు తమ ల్యాప్‌టాప్‌లతో హ్యాండ్స్-ఆన్ సెషన్స్‌లో పాల్గొనడం ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందుతారని చెప్పారు. ఏపీఎస్ఎస్ డీసీ ఎస్‌పీవోసీ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం ప్రకారం విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఏపీఎస్ఎస్‌డీసీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎస్‌పీవోసీ కన్సల్టెంట్ తెలిపారు. కోసిన్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చారని వారు పేర్కొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com